

పాఠకులకు, ప్రకటన కర్తలకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు వినాయక చవితి శుభాకాంక్షలు.... - మేనేజింగ్ డైరెక్టర్, రజిని పగిళ్ల

(నేడు కార్యాలయానికి సెలవు రేపు పత్రిక వెలువడదు)


# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ 27.08.2025 | 24 క్యారెట్లు 10,207.00 | కిలో వెండి 1,29,900 | 26 °C | సంపుటి:3 | సంచిక:239

www.vishalabharati.com


# 69 అడుగుల ఖైరతాబాద్ గణేశుడు

- ఖైరతాబాద్ గణేష్ 71వ వార్షికోత్సవం
- థీమ్ విశ్వశాంతి కావడం విశేషం
- ప్రపంచవ్యాప్తంగా శాంతికి చిహ్నం
- 1954లో ఒక అడుగుతో విగ్రహం
- ఇప్పుడు 69 అడుగుల భారీ విగ్రహం
- ప్రధాన పూజ ఉదయం 10 గంటలకు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** భాగ్యనగరంలో ఎంతోమంది భక్తులను ఆకర్షించే ఖైరతాబాద్ గణేష్ వేడుక ఈ ఏడాది 71వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది. ఈసారి పండుగ థీమ్ "విశ్వశాంతి" కావడం విశేషం. ప్రపంచవ్యాప్తంగా శాంతిని కోరుతూ ఈ థీమ్‌ను ఎంచుకున్నారు. గణేశ్ ఉత్సవ కమిటీ చైర్మన్ రాజ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, 1954లో స్వాతంత్ర్య సమరయోధుడు శంకరయ్య ఒక అడుగు విగ్రహంతో ఈ ఉత్సవాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఆ సంప్రదాయం ఇప్పుడు 69 అడుగుల భారీ విగ్రహంగా మారిందని చెప్పారు. "ఈ ఏడాది విగ్రహం 69 అడుగుల ఎత్తుతో ఆకట్టుకుంటోంది. రేపు ఉదయం మొదటి పూజతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి పొన్నం ప్రభాకర్, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దానం నాగేందర్, ఇతర ప్రముఖులు ఈ పూజలో పాల్గొంటారు. ప్రధాన పూజ ఉదయం 10 గంటలకు జరుగుతుంది" అని రాజ్ కుమార్ తెలిపారు.

2 లో



# సభలో ఇక సమరమే..!

## త్వరలో తెలంగాణ శాసనసభ సమావేశాలు

- కాంగ్రెస్ ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది
- ఈ నెల 30వ తేదీ నుంచి ఈ సమావేశాలు
- మొత్తం 5 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు
- ఈనెల 29వ తేదీన మంత్రివర్గ సమావేశాలు
- స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం
- కాళేశ్వరం ప్రాజెక్టుపై చర్చించే అవకాశం

2 లో

తెలంగాణ శాసనసభ సమావేశాలు నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ఈ నెల 30వ తేదీ నుంచి ఈ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నట్లు సమాచారం. మొత్తం 5 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలను ప్రభుత్వం నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. అయితే శాసనసభ సమావేశాలు ప్రారంభం కావడానికి ఒకరోజు ముందు అంటే.. ఈనెల 29వ తేదీన తెలంగాణ మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇక స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నిర్ణయాన్ని ఈ కేబినెట్ భేటీలోనే తీసుకోనున్నట్లు తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటు చేసిన కమిషన్ ఇచ్చిన రిపోర్టును చర్చించేందుకే ఈ అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది.

- విశాలభారతి, స్టేట్ బ్యూరో:

# కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్

- యూరియా కొరతపై కేటీఆర్ స్పందించారు
- సీఎం, మంత్రులు ఎక్కడ ఉన్నారు
- రైతులు సహకార సంఘాల ఎదుట బారులు
- యూరియా దొరకక రైతులు తీవ్ర అసంతృప్తి
- యూరియాను కాంగ్రెస్ ఎంపీలు తీసుకురాలేరు
- రైతులు ధర్నా చేస్తున్న పట్టింపు లేదా?
- మిస్ వరల్డ్ పేరుతో పాలనను గాలికి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కోసం రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. అరకొరగా వస్తున్న యూరియాను దక్కించుకోవాలని రైతులు ఉదయం నుంచి సహకార సంఘాల ఎదుట బారులు తీరుతున్నారు. అధికారులు టోకెన్లు ఇచ్చి యూరియా పంపిణీ చేస్తున్నారు. చాలామంది రైతులు యూరియా దొరకక తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఈ పరిస్థితి పైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని

మిగతా 2 లో

# కాంగ్రెస్ గెలిస్తే రాజకీయ సన్యాసం

- దొంగ ఓట్లపై బండి సంజయ్ మాట్లాడారు
- మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యల్లో నిజం లేదు
- తెలంగాణలో అధికారం మీ చేతిలో ఉంది



- వెంటనే దొంగ ఓట్ల జాబితాను బయటపెట్టాలి
- దొంగ ఓట్లపై ఎలక్షన్ కమిషన్‌కు లేఖ రాయాలి
- 2,25,000 ఓట్ల మెజారిటీతో గెలిచాను
- మహేశ్ గౌడ్‌కు చరిత్ర గుర్తుండదన్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు చేస్తున్న "దొంగ ఓట్లు" ఆరోపణలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన "దొంగ ఓట్లతో బీజేపీ నేతలు గెలిచారు" అనే ఆరోపణల్లో నిజం లేదన్నారు. తెలంగాణలో అధికారం మీ చేతిలో ఉంది కదా. అలాగైతే వెంటనే దొంగ ఓట్ల జాబితాను బయటపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దొంగ ఓట్లను తొలగించాలని ఎలక్షన్ కమిషన్‌కు లేఖ రాయాలని

... మిగతా 2 లో



# ట్రంప్‌పై మోడీ అలక !

- భారత్-అమెరికా మధ్య సుంకాల వివాదం
- రష్యా చమురుతో ఉక్రెయిన్ యుద్ధానికి ఆజ్యం
- భారత్ పై ఇప్పటికే 50 శాతం సుంకాలు
- ఇందులో 25 శాతం జరిమానాగా వసూలు
- జర్మనీకి చెందిన ఓ వార్తా పత్రిక బాంబుపేల్చింది
- ట్రంప్ మోడీతో మాట్లాడేందుకు విఫలయత్నాలు
- నాలుగు సార్లు ఇలా ప్రధాని మోడీకి ఫోన్

**విశాలభారతి, నేషనల్:** భారత్-అమెరికా మధ్య సుంకాల వివాదం నానాటికీ తీవ్రమవుతోంది. రష్యా చమురు కొనుగోలు చేస్తూ ఉక్రెయిన్ యుద్ధానికి ఆజ్యం పోస్తున్నారన్న ఆరోపణలతో అమెరికా భారత్ పై ఇప్పటికే 50 శాతం సుంకాలు విధించింది. ఇందులో 25 శాతం సుంకాలు అయితే

... మిగతా 2 లో



- తెలంగాణలో మళ్లీ వర్షాలు
- వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ
- రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో వానలు
- ఒడిశా వద్ద బలపడి అల్పపీడనం
- ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షాలు
- మరో 13 జిల్లాల్లో భారీ వర్షాలు

# 4 రోజుల పాటు భారీ వర్షాలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణలో మళ్లీ వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం తెల్లవారుజామునుంచే రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో వానలు పడుతున్నాయి. కొన్నిచోట్ల ముసురు వానలు కమ్ముకోగా.. మరికొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. అయితే రానున్న 4 రోజులపాటు తెలంగాణ రాష్ట్రం మొత్తం విస్తారంగా వర్షాలు కురవనున్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఆగస్ట్ 26వ తేదీన ఉదయం ఉత్తర పశ్చిమ బంగాళాఖాతంలో.. ఒడిశా తీర ప్రాంతం వద్ద మరింత బలపడి అల్పపీడనంగా మారినట్లు తెలిపింది. ఈ అల్పపీడనం ప్రభావంతో.. మంగళవారం, బుధవారాల్లో రాష్ట్రంలోని పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు స్పష్టం చేశారు. ఇక బంగాళాఖాతంలో

.. మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం
27.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily






# సభలో ఇక సమరమే..!



మరోవైపు.. ఇటీవల ఆకస్మికంగా మరణించిన జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు.. సమావేశాల తొలి రోజే అసెంబ్లీలో సంతాపం ప్రకటించనున్నారు. అదే సమయంలో ఈ సమావేశాల్లోనే ఉపసభాపతిని ఎంపిక చేయడంపైనా నిర్ణయం తీసుకోనున్నారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టుపై రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికకు ఇప్పటికే రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది.

ఈ నేపథ్యంలోనే ఈ సమావేశాల్లో పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఇక ఈ సమావేశాల్లోనే సభలోని ఎమ్మెల్యేలందరికీ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌ను ప్రభుత్వం అందించనున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ అసెంబ్లీ సమావేశాలు దాదాపు 5 రోజుల పాటు నిర్వహించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల నిర్వహణ కోసం ఇప్పటికే అసెంబ్లీ సిబ్బందికి సంబంధిత ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన రిపోర్టు 600 పేజీలకు పైగా ఉంది. ఈ ఈ రిపోర్టును సభ్యులందరికీ అందజేసి.. అన్ని పార్టీల అభిప్రాయాలను తీసుకుని.. ఆ తర్వాత దీనిపై పూర్తి స్థాయిలో చర్చించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. చర్చల తర్వాత.. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుకు సంబంధించి తుది నిర్ణయాలు తీసుకోనున్నారు. మరోవైపు.. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్‌ను సవాల్ చేస్తూ.. కేసీఆర్, హరీష్ రావులు ఇప్పటికే తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

# కాంగ్రెస్ గెలిస్తే రాజకీయ సన్యాసం

(మొదటి పేజీ తరువాయి)

బండి సంజయ్ అన్నారు. దొంగ ఓట్ల రద్దు తరువాత అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు వెళదాం. కాంగ్రెస్ కనుక ఎన్నికల్లో గెలిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన ఛాలెంజ్ స్వీకరించగలదా? అని బండి సంజయ్ సవాల్ విసిరారు.

**కరీంనగర్ ప్రజలను అవమానించడమే...?**

తాను కరీంనగర్ నుంచి 2,25,000 ఓట్ల మెజారిటీతో గెలిచానని.. దొంగ ఓట్ల వల్ల అని మాట్లాడడం, కరీంనగర్ ప్రజలను అవమానించడం కాకపోతే మరేంటి?" అని బండి సంజయ్ మండిపడ్డారు. మహేశ్ గౌడ్‌కు చరిత్ర గుర్తుండదు అని ఎద్దేవా చేశారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను చూస్తే 'గజిని' సినిమా గుర్తొస్తుంది. ఒక్కసారి బండి సంజయ్‌ను బీసీ అని విమర్శిస్తారు. మరి ఇప్పుడు దేశ్‌ముఖ్ అని నన్ను పిలుస్తున్నారు. అంటే మహేష్ గౌడుకు తాను చెప్పింది ఏమిటో కూడా గుర్తుండదు అని ఎద్దేవా చేశారు. ఒక్కసారి కూడా వార్డు మెంబర్ గానైనా గెలవని టీపీసీసీ చీఫ్‌కు ఓట్ల చోరీ గురించి ఏమి తెలుస్తుంది?" అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

**పంచాయతీలకు నిధులు ఇచ్చిందెవరు...?**

"20 నెలల పాలనలో ఒక్క పైసా కూడా పంచాయతీలకు నిధులు ఇవ్వని పార్టీ కాంగ్రెస్. కేంద్రం నిధుల కోసమే పంచాయతీ ఎన్నికలు జరుపుతున్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులిచ్చింది కేవలం కేంద్ర ప్రభుత్వం మాత్రమే. ఓట్ల కోసం యాచన చేయాల్సిన స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. హిందువులపట్ల చులకన ధోరణితో వ్యవహరిస్తూ, మతాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారు. నేను గెలిచానంటే అది హిందూ ఓట్లతోనే. తెలంగాణలో బలమైన హిందూ ఓటు బ్యాంకు నిర్మించడమే మా లక్ష్యం" అని బండి సంజయ్ స్పష్టం చేశారు.

**మత రాజకీయాలపై విమర్శలు...**

కాంగ్రెస్ మతం పేరుతో ఓట్లు అడిగే బిచ్చగాళ్లలా మారింది. మసీదుల్లోకి వెళ్లి టోపీ పెట్టుకుని ప్రార్థనలు చేస్తూ కొందరు నేతలు నటిస్తారు. కానీ హిందువులు గణేశ్ ఉత్సవాల్ని జరుపుకోవాలన్నా కూడా షరతులు పెడతారు. బీజేపీ అధికారంలోకి వస్తే చట్టపరంగా గణేశ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం. హిందూ ధర్మ పరిరక్షణ కోసం బీజేపీ ఎల్లప్పుడూ పోరాడుతుంది" అన్నారు.



- దొంగ ఓట్లపై బండి సంజయ్ మాట్లాడారు
- మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యల్లో నిజం లేదు
- తెలంగాణలో అధికారం మీ చేతిలో ఉంది
- వెంటనే దొంగ ఓట్ల జాబితాను బయటపెట్టాలి
- దొంగ ఓట్లపై ఎలక్షన్ కమిషన్‌కు లేఖ రాయాలి
- 2,25,000 ఓట్ల మెజారిటీతో గెలిచాను
- మహేశ్ గౌడ్‌కు చరిత్ర గుర్తుండదన్నారు

**రోహింగ్యాలపై ఆరోపణలు...**

"రోహింగ్యాలు 2014కి ముందే దేశంలోకి అక్రమంగా వచ్చారు. అప్పట్లో పాలకులెవరో మర్చిపోకండి. అప్పుడే దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నదని ఆ పార్టీ నేతలకే గుర్తులేదు. ఇప్పుడు వారిని వెనక్కి పంపిద్దామంటే కూడా కాంగ్రెస్ పార్టీ కేంద్రానికి సహకరించడంలేదు. మేము అయితే సరిహద్దుల్లో ఫెన్సింగ్ పెట్టాము, అక్రమ వలసను అడ్డుకుంటున్నాం. విదేశీయులు పాస్‌పోర్టు, వీసా గడువు ముగిశాక వాళ్లను దేశం నుంచి వెనక్కి పంపిస్తున్నామని" బండి సంజయ్ అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్



(మొదటి పేజీ తరువాయి)

టార్గెట్ చేశారు.

**కాంగ్రెస్ ఎంపీలు తీసుకురాలేరు, బీజేపీ ఎంపీలు అడగలేరు...**

రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం పడరాని పాట్లు పడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రానికి అవసరమైన యూరియాను కాంగ్రెస్ ఎంపీలు తీసుకురాలేరని, బీజేపీ ఎంపీలు అడగలేరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. యూరియా కోసం రైతులు ధర్నా చేస్తున్న పట్టింపు లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు.

**సీఎం, మంత్రులు ఎక్కడున్నారు...?**

సీఎం, మంత్రులు ఎక్కడున్నారు? సమస్యలు ఇక్కడుంటే సీఎం, మంత్రులు ఉండేది ఢిల్లీ, బీహార్ లోనా అంటూ ఆయన ప్రశ్నించారు. జాతీయ పార్టీలకు ఓట్లు , రాష్ట్ర ప్రజలకు పాట్లు అంటూ సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసహనం వ్యక్తం చేశారు. కాగా రాష్ట్రంలో రైతుల యూరియా కష్టాల పైన ఇప్పటికే మాజీ మంత్రి హరీష్ రావు సైతం సీఎం రేవంత్ రెడ్డి ని టార్గెట్ చేశారు.

**సీఎంకు ముందుచూపు లేకపోవడం వల్లే రైతులకీ కష్టాలు...**

రైతులకు యూరియా సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయిందని హరీష్ రావు విమర్శించారు. రైతులు యూరియా దొరకక ఇబ్బందులు పడుతుంటే ప్రతిపక్షాల దుష్ప్రచారం అని అధికారపక్షం ప్రచారం చేయడం దారుణమని ఆయన మండిపడ్డారు. సీఎంకు ముందుచూపు లేకపోవడం వల్లే రైతులు కన్నీళ్లు పెట్టుకోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.

**ప్రభుత్వ వైఫల్యం వల్లే రైతులకు ఈ బాధ...**

నాటి రోజులు తెస్తామని పదే పదే చెప్పిన రేవంత్ రెడ్డి అన్నమాట నిలుపుకుని మళ్లీ రైతులకు నాడు కష్టాలు పడిన కాంగ్రెస్ దుర్మార్గపు పాలన నాటి రోజులను తీసుకొచ్చాడు అన్నారు. మిస్ వరల్డ్ పేరుతో రెండు నెలలు పాలనను గాలికి వదిలేసి, రైతుల గురించి ఆలోచించకుండా వ్యవహరించిన ఫలితమే ఇప్పుడు రైతులకు యూరియా కష్టాలు అన్నారు. ఎరువులు, విత్తనాల గురించి సీఎం సమీక్ష చేయలేదని, ఒక బాధ్యత, ప్రణాళిక, కార్యాచరణ ఏది లేదని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యం వల్లే రైతులకు ఈరోజు ఎరువుల కష్టాలు వచ్చాయని హరీష్ రావు టార్గెట్ చేశారు.

- యూరియా కొరతపై కేటీఆర్ స్పందించారు
- సీఎం, మంత్రులు ఎక్కడ ఉన్నారు
- రైతులు సహకార సంఘాల ఎదుట బారులు
- యూరియా దొరకక రైతులు తీవ్ర అసంతృప్తి
- యూరియాను కాంగ్రెస్ ఎంపీలు తీసుకురాలేరు
- రైతులు ధర్నా చేస్తున్న పట్టింపు లేదా?
- మిస్ వరల్డ్ పేరుతో పాలనను గాలికి

# ట్రంప్ పై మోడీ అలక !

(మొదటి పేజీ తరువాయి)

మరో 25 శాతం జరిమానాగా వసూలు చేస్తోంది. ఇప్పటికే 25 శాతం సుంకాల పెంపు అమల్లోకి రాగా, రేపటి నుంచి మరో 25 శాతం మోత మోగబోతోంది. ఈ నేపథ్యంలో జర్మనీకి చెందిన ఓ వార్తా పత్రిక బాంబుపేల్చింది.

సుంకాల పెంపు నేపథ్యంలో ట్రంప్.. భారత ప్రధాని మోడీకి ఫోన్ చేసి మాట్లాడేందుకు విఫలయత్నాలు చేస్తున్నట్లు జర్మనీలోని మింజ్ నగరం నుంచి వెలువడే ఫ్రాంక్ ఫర్టర్ అలీజ్ మైన్ అనే పత్రిక కథనం ప్రచురించింది. ఈ మధ్య కాలంలోనే నాలుగు సార్లు ఇలా ప్రధాని మోడీకి ఫోన్ చేసి మాట్లాడేందుకు ట్రంప్ ప్రయత్నించారని, అయితే ఆయనకు నిరాశ తప్పలేదని తెలిపింది. దీంతో భారత్-అమెరికా మధ్య బంధం ఏ స్థాయిలో పతనమైందో అర్థమవుతోంది.

ప్రస్తుతం ప్రపంచంలో బ్రెజిల్ కాకుండా భారత్ పై మాత్రమే అమెరికా 50 శాతం సుంకాలు విధిస్తోంది. మిగతా దేశాలకు మాత్రం ఊరటనిస్తోంది. అంటే రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో భారత్ పై అమెరికా ఆగ్రహం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. అయితే ఇదే విషయం ఫోన్ చేసి చర్చించేందుకు ట్రంప్ .. ప్రధాని మోడీకి ఫోన్ చేస్తున్నా ఆయన స్పందించడం లేదని ఈ పత్రిక వెల్లడించింది.

ట్రంప్ విషయంలో మోడీ మనస్తాపం చెందారని ఈ పత్రిక కథనంలో పేర్కొంది. అందుకే ఇలా ఫోన్ కాల్స్ కు స్పందించడం లేదని తెలిపింది. ట్రంప్ విధానం సాధారణంగా అమెరికా మార్కెట్‌పై ఇతర దేశాలు ఆధారపడటాన్ని ఉపయోగించుకోవడానికి ఆయనకు వీలు కల్పించిందని కూడా అది పేర్కొంది. కానీ మోడీ దీనిని ప్రతిఘటించారని తెలిపింది. మోడీ తన మొదటి పదవీకాలంలో భారతదేశ ఆర్థిక ప్రయోజనాలకు రాజీ పడకుండా ట్రంప్‌తో సహకార సంబంధాన్ని కొనసాగించారని తెలిపింది. ఈ పరిస్థితిలో ఆశ్చర్యకరమైన అంశం ట్రంప్ మోడీని ఒప్పించడానికి పదేపదే చేసిన ప్రయత్నాలు అని పేర్కొంది.

- భారత్-అమెరికా మధ్య సుంకాల వివాదం
- రష్యా చమురుతో ఉక్రెయిన్ యుద్ధానికి ఆజ్యం
- భారత్ పై ఇప్పటికే 50 శాతం సుంకాలు
- ఇందులో 25 శాతం జరిమానాగా వసూలు
- జర్మనీకి చెందిన ఓ వార్తా పత్రిక బాంబుపేల్చింది
- ట్రంప్ మోడీతో మాట్లాడేందుకు విఫలయత్నాలు
- నాలుగు సార్లు ఇలా ప్రధాని మోడీకి ఫోన్



# గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు చేయండి

- **నిమజ్జనం కోసం గుర్తించిన చెరువులు, కుంటలు వద్ద భారీ కేడ్లు, క్రేన్లు అందుబాటులో ఉంచాలి**
- **రంగారెడ్డి జిల్లా అధికారులకు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశాలు**

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీలోని కొంగరకలాన్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనానికి సంబంధించి ఆయా మండలాల్లోని చెరువుల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని, నిమజ్జనం కొరకు గుర్తించిన చెరువులు, కుంటలు వద్ద భారీ కేడ్లు, క్రేన్లు అందుబాటులో ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు, ఎంపీడీవోలకు తెలియజేశారు. తదుపరి వనమహోత్సవంలో భాగంగా మండలాల వారిగా ఇచ్చిన లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, సంబంధిత నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు చేయండి

- **జిల్లా నోడల్ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలతో జిల్లా అదనపు కలెక్టర్ సమావేశం**
- **ఓటర్ జాబితాను సిద్ధం చేసుకోవాలని జిల్లా అధికారులకు ఆదేశాలు**

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఎప్పుడు ఎన్నికలు వచ్చిన సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా నోడల్ అధికారులు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీఓలు తదితరులతో ముందస్తు ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామాల వారీగా పోలింగ్ బూతులు, ఓటర్ లిస్టులు, పోలింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందికి సంబంధించి అన్ని సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఓటర్ జాబితాను సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, సంబంధిత నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు



# 4 రోజుల పాటు భారీ వర్షాలు

- తెలంగాణలో మళ్లీ వర్షాలు
- వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ
- రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో వానలు
- ఒడిశా వద్ద బలపడి అల్పపీడనం
- ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షాలు
- మరో 13 జిల్లాల్లో భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పడిన ఈ అల్పపీడనం.. రానున్న రెండు రోజుల్లో పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడి.. తీవ్ర అల్పపీడంగా మారే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించారు. ఈ అల్పపీడనం ప్రభావంతో.. (ఆగస్ట్ 26వ తేదీన) మంగళవారం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు.

ఇక రాష్ట్రంలోని మరో 13 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. మరోవైపు.. తూర్పు తెలంగాణ జిల్లాల్లో కుండపోత వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ అధికారులు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఆగస్టు 27వ తేదీన ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, కొమురం భీమ్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని.. వీటితోపాటు ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు వీచే అవకాశాలు ఉన్నట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది.

అదే సమయంలో ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్, హన్మకొండ, భద్రాద్రి కొత్తగూడెం, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, ములుగు, నల్గొండ, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, నిర్మల్, నిజామాబాద్, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడా మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వెల్లడించింది.



# 69 అడుగుల ఖైరతాబాద్ గణేశుడు

ముంబైలో ప్రసిద్ధి చెందిన లాల్‌బాగ్చా రాజా విగ్రహం ముంబై ప్రజల భక్తి, కళానైపుణ్యం, ఉత్సాహానికి ప్రతీకగా నిలుస్తుంది. లాల్‌బాగ్చా రాజా చరిత్ర చాలా సుప్రసిద్ధం. ఇది 1934లో స్థాపించబడిన లాల్‌బాగ్చా రాజా సార్వజనిక్ గణేశోత్సవ్ మండల్ యొక్క విగ్రహం. ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు లాల్‌బాగ్చా రాజా దర్శనం కోసం తరలివస్తారు. ఈ విగ్రహం ఆవిష్కరణ పండుగకు ప్రధాన ఆకర్షణలలో ఒకటి.

వినాయక చవితి అనేది పది రోజుల పండుగ. ఇది హిందూ పంచాంగం ప్రకారం, 'భాద్రపద' మాసం నాల్గవ రోజున ప్రారంభమై 'అనంత చతుర్దశి'తో ముగుస్తుంది. వినాయకుడిని "కొత్త ప్రారంభాలకు అధిపతి"గా మరియు "విఘ్నాలను తొలగించే దేవుడు"గా పూజిస్తారు. ఈ సంవత్సరం పండుగ ఆగస్టు 27న ప్రారంభమై, పది రోజుల పాటు జరగనుంది.

vishalabharathi Telugu Daily

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

బుధవారం
27.08.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com




## ఎక్స్‌ప్రెస్ వే పై కారు బోల్తా

### ఇద్దరికి తీవ్ర గాయాలు



**రాజేంద్రనగర్, విశాలభారతి :**
ఆరంగర్ చౌరస్తా నుంచి మెహిదీపట్నం వెళ్తున్న ఓ కారు పీవీఎన్ ఆర్ ఎక్స్‌ప్రెస్ వే పై అదుపు తప్పి బోల్తా పడింది. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు గాయాలు అయ్యాయి.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. గాయపడిన వారిని అస్పత్రికి తరలించారు. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను క్లియర్ చేశారు.




## పర్యావరణ పరిరక్షణకు ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుంది

**గట్టుప్పల, విశాల భారతి:**
పర్యావరణ పరిరక్షణకు నిరంతరం కస్తూరి ఫౌండేషన్ కృషి చేస్తుందని. అందులో భాగంగానే ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలని కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు సైతం ఏర్పాటు నిర్వహిస్తున్నామని కస్తూరి ఫౌండేషన్ సభ్యుడు పగిళ్ల బిక్షం అన్నారు మంగళవారం కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ సార్ గారు పంపించిన మట్టి గణపతుల విగ్రహాలను గట్టుప్పల మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థులకు ఆర్ఎస్ఎస్ చండూరు ఇంచార్జ్ అజయ్ తో కలిసి విగ్రహాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా బిక్షం మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుతూ. సాంప్రదాయపద్ధంగా గణపతి పండుగను జరుపుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతినే పూజించాలని అన్నారు . కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ చరణ్ చేపట్టే ప్రతి సేవా కార్యక్రమం సమాజం మార్పు కోసమేనని అన్నారు. ఈ కార్యక్రమంలోగంజి రాములు గాజుల అనిల్ కొంగరి నరహరి గంజి శంకర్ చెరుపెల్లి శ్యామ్ కొంగర పాండు జెల్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలి

### జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్

**ఎల్బీనగర్ విశాలభారతి:**
పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ కోరారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న మట్టి వినాయకులను ఆమె ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజిస్తూ ప్రజలందరూ వినాయకుని నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరుపుకోవాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. వినాయకుని పండుగ అంటనే యువకులు ఉత్సావంతులు అత్యంత ఉత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రమోహన్ రెడ్డి, మల్లారెడ్డి అనంతరెడ్డి, నరసింహారెడ్డి, నరేష్,శ్రీనివాస్ గౌడ్,నరసింహ, దేరంగుల కృష్ణ,గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## సిబ్బంది కుటుంబాలకు బాసటగా పోలీసు భద్రత స్కీమ్

### జిల్లా ఎస్పీ కె. నరసింహ

**తిరుమలగిరి, విశాలభారతి:**
సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రమేష్ రాథోడ్ అకాలంగా మృతి చెందినారు. మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ రమేష్ కుటుంబానికి పోలీసు భద్రత స్కీం నగదు చెక్కును జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ అందజేసినారు. పోలీసు శాఖలో పని చేస్తూ ఆకాలంగా ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాలను పోలీసు శాఖ అన్ని విధాలుగా అదుకుంటుందని, దివంగత సిబ్బంది కుటుంబాలకు పోలీసు భద్రత స్కీమ్ బాసటగా నిలుస్తుంది అన్నారు. రమేష్ కుటుంభం యొక్క సంక్షేమానికి కృషి చేస్తామని ఎస్పీ తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, పోలీసు సంఘం అధ్యక్షులు ఎస్సై రామచందర్, బరోసా సెంటర్ మహిళా ఎస్సై మౌనిక, సిబ్బంది ఉన్నారు.



## వీసీ, రిజిస్ట్రార్లు వేధిస్తున్నారని శాస్త్రవేత్తల ఆందోళన

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న శాస్త్రవేత్తలపై వీసీ, రిజిస్ట్రార్ ల కక్షసాధింపు చర్యలను నిరసిస్తూ మంగళవారం మధ్యాహ్నం వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు (టస) నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. వ్యవసాయ యూనివర్సిటీలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పై వీసీ దృష్టికి తీసుకురావడం జరిగిందని, ఉద్యోగుల విన్నపాలను పట్టించుకోకుండా కక్ష పూర్వకంగా ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నారని శాస్త్రవేత్తలు ఆవేదన వ్యక్తం చేశారు.
అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# ఇంకెన్నాళ్లు ఎదురుచూపులు



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
మంచాల మండలంలోని ఆగపల్లి గ్రామం నుంచి మంచాల వరకు రోడ్డు నిర్మాణం కోసం ఇంకెన్నాళ్లు ఎదురు చూడాలని సిపిఎం మంచాల మండల కార్యదర్శి వర్గ సభ్యులు సిలువేరు రాజు అన్నారు. మంగళవారం సిపిఎం కాగజ్ ఘాట్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆగపల్లి నుండి మంచాల వరకు రోడ్డు నిర్మాణం చేయాలని గ్రామంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నేతలు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రోడ్డు సాంక్షన్ చేసిన నేటి ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని విమర్శించారు. వర్షాకాలం లో రోడ్డు మధ్యలో వర్షం నీరు నిలవడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారనీ అన్నారు. ఆగపల్లి నుండి మంచాల వరకు రోడ్డు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభం చేయకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కందుకూరి యాదగిరి, నాయకులు కందుకూరి నగేష్, యాదయ్య, బిక్షపతి, దానయ్య,భరత్, కృష్ణ, రాజు, రంజిత్, మణి పాల్గొన్నారు.

- ఆగపల్లి నుండి మంచాల వరకు రోడ్డు
- పనులు వెంటనే ప్రారంభించాలి
- గతంలో సాంక్షన్ అయిన రోడ్డు నిర్మాణం
- మండలం కార్యదర్శివర్గ సభ్యులు రాజు

# ఎమ్మెల్యే రాజీనామా చేయాలి




**తొర్రూరు, విశాలభారతి:**
స్థానిక సమస్యల సాధనకై భారతీయ జనతా పార్టీ తొర్రూరు అర్బన్ మరియు రూరల్ మండలాల కమిటీ ల ఆధ్వర్యంలో స్థానిక సమస్యల సాధన కోసం తొర్రూరు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. స్థానిక సమస్యలను సైతం కనీస స్థాయిలో పరిష్కరించలేని శాసనసభ్యురాలు యశస్వినిరెడ్డి బేషరతుగా రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు. మండలంలో నిరుపేదలను విస్మరించి కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం శోచనీయమని, గత ప్రభుత్వం కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. తొర్రూరు మున్సిపాలిటీతో పాటు మండలం లోని గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని మురుగు కాలువల నిర్మాణం పారిశుధ్యం పరిశుభ్రత పై స్థానిక అధికారులు చొరవ చూపాలని అన్నారు. ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మండలంలోని రైతులు సింగిల్ ఫేస్ విధ్యుత్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని సమస్యను అధిగమించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. పై మౌలిక సమస్యలపై స్థానిక శాసనసభ్యురాలు స్పందించికపోయినట్లయితే బిజెపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆనంతరం బిజెపి నాయకులు స్థానిక తహసీల్దార్ గారికి మరియు మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలపై మున్సిపల్ కమిషనర్ గారికి వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ రాస్తారోకో ధర్నా కార్యక్రమం లో బిజెపి తొర్రూరు అర్బన్ రూరల్ మండలాల అధ్యక్షులు పైండ్ల రాజేష్ ,గట్టు రాంబాబులు పాల్గొనగా బిజెపి పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ,జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ కుమార్, బిజెపి అర్బన్ రూరల్ మండలాల నాయకులు నడిగడ్డ సందీప్, కొండా యాకన్న, అలిసేరి రవిబాబు, బి సురేష్, గుండా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

- బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో

## వినాయక చవితి శుభాకాంక్షలు



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలకు నందివనపర్తి మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజు నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ గణనాథుని ఆశీస్సులు ఉండాలని, క్షేమ, స్థైర్య, ఆయురారోగ్యాలు, సకల సంపదలు సిద్ధించాలని, సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, పేదల సంక్షేమానికి ఎదురవుతున్న విఘ్నాలన్నీ తొలగిపోయి, ప్రజలందరికీ విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో మరింత అభివృద్ధి చెందాలని ఆయన అభిలాషించారు.

# సబ్ రిజిస్టర్ కార్యాలయం తరలిస్తే సహించేది లేదు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తరలించొద్దని బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ ప్రజలకు 1969వ సంవత్సరం నుండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అందుబాటులో ఉంది. కాగా ప్రస్తుతం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ సమీపంలో మంఖాల్ కు తరలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం తీసుకుందన్నారు. దీనివల్ల ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని, ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నిర్మాణం మొదలుపెట్టిన భవనాన్ని పూర్తి చేయకుండా, కార్యాలయాలను నియోజకవర్గం నుంచి తరలిస్తే నియోజకవర్గ అభివృద్ధి ఆగిపోవడమే కాకుండా ఉపాధి అవకాశాలు కోల్పోతామని కలెక్టర్ కు సవివరంగా తెలిపి, ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనుకకు తీసుకొని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని యధావిధిగా కొనసాగించాలని కలెక్టర్ ను కోరామని ఆయన పేర్కొన్నారు.

- తరలింపుకు వ్యతిరేకిస్తూ కలెక్టర్‌కు ఫిర్యాదు
- రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి , యాచారం మాజీ జెడ్పిటిసి కర్నాటి రమేష్ గౌడ్ , ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ కృపేష్ ,నాయకులు పాచ్చ భాష ,శివకుమార్ , జెర్కొని రాజు , బుగ్గరాములు, వేణు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పర్యావరణహితంగా జరుపుకోవాలి



**నాచారం, విశాలభారతి:**
వినాయక చవితి పర్వదినాన్ని పర్యావరణహితంగా జరుపుకోవాలని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అన్నారు.మల్లాపూర్ వార్డు కార్యాలయం వద్ద మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ. పర్యావరణం పై ప్రజల్లో చైతన్యం కలిగించే చర్యలో భాగంగా మట్టి విగ్రహాలను నెలకొల్పి, కాలుష్య నియంత్రణకు పాటుపడాలన్నారు. మట్టి వినాయకులు ప్రతిష్టించి ఇళ్లల్లోనే పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్‌గా పదోన్నతి



**ఆర్మూర్, విశాలభారతి:**
డొంకేశ్వర్ మండలంలోని నికాల్ పూర్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు దండి అనంత్ పదోన్నతి పొందారు. ఎస్ జి టి నుండి ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ గా పదోన్నతి పొందినందుకు ఆనందం వ్యక్తం చేశారు.

# హెచ్ఎమ్‌డీఏ కమిషనర్‌కు ధన్యవాదాలు



బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

**బోడుప్పల్, విశాలభారతి:**
బోడుప్పల్ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మంగళవారం HMDA కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు.
ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ, "బోడుప్పల్ పరిధిలో రోడ్ల నిర్మాణం,రోడ్ల విస్తరణ, సదుపాయాల మెరుగుదలకు HMDA నిధులు కేటాయించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో స్థానిక ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు, రవాణా వ్యవస్థ మరింత మెరుగవుతుందని అన్నారు.అలాగే భవిష్యత్తులో బోడుప్పల్ ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకొనిహౌ లైబ్రరీ, మినీ ఫంక్షన్ హాల్స్ వంటి సామాజిక వసతుల కోసం నిధులు మంజూరు చేయాలని ఆయన HMDA కమిషనర్‌ను కోరారు. ప్రజలకు అవసరమైన వసతులు అందించడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని అజయ్ యాదవ్ హామీ ఇచ్చారు.అదే విధంగా బోడుప్పల్ లో రెండు వైకుంఠ దామాల నిర్మాణాల కోసం కూడా నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పై అంశాల పట్ల HMDA కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్బోడుప్పల్ అభివృద్ధి అవసరాలను గమనించి, సాధ్యమైన మేరకు సహకరిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.కమిషనర్ ను కలిసిన వారిలో మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి,సీసా వెంకటేష్ గౌడ్, భూక్య సుమన్ నాయక్ తదితరులు ఉన్నారు.

# ఎర్ర సూర్యుడు సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ



**తిరుమలగిరి, విశాలభారతి:**
మంగళవారం రోజు తిరుమలగిరి మండల కేంద్రంలో పూలే అంబేద్కర్ చౌరస్తాలో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి , సంతాప సభ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఎల్లముల యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై నారు. ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఎర్రజెండా ముద్దుబిడ్డ,ఎర్ర సూర్యుడు పోరాటాల యోధుడని అభివర్ణించారు. సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశలో ఏఐఎస్ఎఫ్ నుండి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల మీద పోరాటాలు చేసి విద్యార్థుల హక్కులను సాధించాడు. వేదిక మీద ప్రజా సమస్యల గురించి మాట్లాడుతూ ఉంటే శత్రువులు సైతం శ్రద్ధగా వినేవారని అని అన్నారు. వారు లేని లోటు సిపిఐ పార్టీకి కాకుండా వామపక్ష ఉద్యమ నికి అన్ని వర్గాల ప్రజలకు లౌకిక ప్రజాస్వామ్య వాదులకు తీరని నష్టంగా భావిస్తున్నాము. ఈ సంతాప సభలో సామాజిక ఉద్యమ నాయకుడు మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య, సిపిఐ మండల కార్యదర్శి ఎస్డి ఫయాజ్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాం ప్రభువు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఏక్బాల్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు కందుకూరి ప్రవీణ్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తిపిరాల శ్రీకాంత్, బీసీ పోరాట హక్కుల సమితి తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ బండారు కిరణ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జంపాల మల్లయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి సట్టు నరసయ్య, బోండ్ల వెంకన్న, కందుకూరి రవి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


# ఆర్థికసాయం అందజేసిన ఎమ్మెల్యే యశస్విని



**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలకేంద్రానికి చెందిన హమాలీ చిట్టబోయిన వీరయ్య మూడు రోజుల క్రితం మరణించగా ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్,జిల్లా విజయ డైరీ చైర్మెన్ కాసారపు ధర్మారెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న,ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు,గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య,ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి రాజుల రమేశ్,తోటకూరి పాండు కృష్ణ, బోనగిరి యాకస్వామి,ఓడపల్లి రవి, రామచంద్రూ నాయక్,మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేశ్,మండల,గ్రామ నాయకులు, యువజన నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సింగర్ మధుప్రియ పుట్టినరోజు వేడుకలు

**మునుగోడు, విశాలభారతి:**
**తెలంగాణ ముద్దుబిడ్డ ఉద్యమ గొంతుక డైనమిక్ సింగర్ మధుప్రియ హైదరాబాద్ లోని వారి నివాసంలో పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్.**



# పాడి పరిశ్రమ అభివృద్ధికి సహకారం అందిస్తాం

## తెలంగాణ డెయిరీ సూపరిటెండెంట్ దేవేందర్

**తొర్రూరు, విశాలభారతి:**
పాడి పరిశ్రమ అభివృద్ధికి సహకారం అందిస్తామని తెలంగాణ డెయిరీ సూపరిటెండెంట్ దేవేందర్ తెలిపారు. మంగళవారం మండల శివారులోని తొర్రూరు విజయ పాలశీతలీకరణ కేంద్రంను తెలంగాణ డెయిరీ రాష్ట్ర అధికారులు సందర్శించారు. పాల సేకరణ, విక్రయాలు, పాడి రైతుల అభివృద్ధి తదితర అంశాలపై తొర్రూరు డెయిరీ చైర్మన్ రాసాల సమ్మయ్యను అడిగి తెలుసుకున్నారు. పాలశీతలీకరణ కేంద్రంలో భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రహరీ ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేస్తామని అధికారులు తెలిపారు. తొర్రూరులో విజయ డెయిరీ పార్లర్ మంజూరు చేస్తున్నట్లు తెలంగాణ డెయిరీ సూపరిటెండెంట్ దేవేందర్ తెలిపారు.తొర్రూరు పాలకేంద్రం చైర్మన్ రాసాల సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో విశ్రాంత అదనపు కలెక్టర్ సుబ్బారావు, వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ కే శ్రావణ్ కుమార్ లతో కలిసి సూపరిటెండెంట్ దేవేందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీఎన్ టి యూసీ రాష్ట్ర అధ్యక్షులు పోరిక అశోక్ కుమార్, పాలకేంద్రం ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, తొర్రూరు, మహబూబాబాద్ జిల్లా కేంద్రం మేనేజరులు సురేష్, బారి వెంకటనారాయణ, ప్రతినిధులు చంద్రమౌళి, సతీష్ లు పాల్గొన్నారు.





# దండు కొండయ్య కుటుంబానికి పరమార్శ

## ఆర్థిక సహాయం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు
## ఏల.సుందర్ కామారెడ్డి గూడెం ఎంపిటిసి క్లాస్టర్ ఇంచార్జీ

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలం కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు దండు.రాజు తాత దండు. కొండయ్యా (65) గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతు చనిపోయిన తరుణంలో నేడు వారి కుటుంబాని పరమార్శించిన ఆర్థిక సహాయం 5000-వేల రూపాయలు అందించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏల.సుందర్ ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత.రవి,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లోబోయిన. గిరి యాదవ్,కార్యదర్శి తాళ్లపెల్లి.మహేష్,సీనియర్ నాయకులు బిళ్ళ.యాదవరెడ్డి, మరాఠీ.మల్లేష్,మోలుగురి. సోమనర్సయ్య,దండు. సోమయ్య,గాదరి.శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.




# గణేష్ మట్టి విగ్రహాల పంపిణీ

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలకేంద్రంలో వినాయక చవితిని పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ రామ క్లాత్ ఎంపోరియంలో మండల ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన ఆ సంఘం అధ్యక్షుడు ఇరుకుళ్ళ శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని,అందుకు ఇంటింటా మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్టించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కోశాధికారి యామ సంతోష్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు బుక్క రాములు,బుక్క శ్రీధర్, శ్రీరంగం సందీప్,మండల పద్మశాలి కులస్తులు,తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**వాజేడు, విశాలభారతి:**
ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలో అనారోగ్య పాలై ఆసుపత్రిలో అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేసి ఆర్థికంగా నష్టపోయిన రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద నిధులు మంజూరు చేయడం జరిగింది సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన లబ్ధిదారులకు వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. పేరూరు గ్రామానికి చెందిన ఎస్.కె నసీమా కు ఒక లక్ష 32000, చెరుకూరు గ్రామానికి చెందిన కాకర్లపూడి లావణ్య కు 60000 రూపాయలు. మురుమూరు గ్రామానికి చెందిన బోధ బోయిన చంద్రశేఖర్ కు 37,500 రూపాయలు, రాంపురం గ్రామానికి చెందిన గగూరి ఇస్తారికి 36,000 రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్ మాట్లాడుతూ... అనారోగ్య పాలయి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా నష్టపోయిన వ్యక్తులకు ప్రతి నెల మండలానికి ఐదు లక్షల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటాయించడం జరుగుతుంది. ఎవరైనా అనారోగ్య పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా నష్టపోయిన వ్యక్తులు సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు, మైనార్టీ నాయకులు ఎస్.కె ఖాజావలి, చెన్నం శ్రీను, పసుల లక్ష్మణ్, చెన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత్ నగర్ సబ్-స్టేషన్ అప్‌గ్రేడ్

**కూకట్ పల్లి, విశాలభారతి:**
ప్రశాంత్ నగర్ ఐడిఏ, రాజీవ్ గాంధీ నగర్, శ్రీ శ్రీ నగర్ వంటి కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న కరెంటు సమస్యలకు ఎట్టకేలకు ఉపశమనం లభించింది. ఈ సమస్యకు టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషరఫ్ ఫారూఖీ చొరవతో సుమారు 2 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ పనులను సోమవారం ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. ఇందులో భాగంగా ఈ ప్రాంతంలోని 33/11 కేవీ సబ్-స్టేషన్‌లో కొత్తగా 16 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. డీఈ బోయిన్పల్లి గోపాలరావు ఇచ్చిన సమాచారం మేరకు, ఈ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ వల్ల వేలాది మంది ప్రజలకు, వ్యాపార సంస్థలకు నిరంతరాయంగా, స్థిరమైన విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. సబ్-స్టేషన్ అప్‌గ్రేడ్ కార్యక్రమానికి ఎస్ఈ సికింద్రాబాద్- గోపయ్య, ఎస్ఈ స్కాడా సర్కిల్- దిలీప్‌కుమార్, డీఈ బోయిన్పల్లి గోపాలరావు, ఏడిఈ రంగారెడ్డి సతీష్ బాబు, డీఈ లైన్లు, డీఈ ఎంఆర్టీ, ఏడీలు, ఐడీపీఎల్ ఏఈలు, ఇంజనీర్లు, సిబ్బంది హాజరయ్యారు. స్థానిక ప్రజల దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించడంలో ఈ అప్‌గ్రేడ్ ఒక కీలక అడుగు అని ఏఈ అక్బర్ పేర్కొన్నారు.

# చదువుల కొరకు ప్రతి నెల రూ. 5000

**మునుగోడు, విశాలభారతి:**
ఇప్పర్తి గ్రామం మంగళవారం గోలి లింగస్వామి అడగానే నేనున్నానంటూ ముందుకు వచ్చి కీ. శే దోటి సైదులు చిన్న కుమారుడికి దోటి అజయ్ కుమార్ కు పై చదువుల కొరకు ప్రతి నెల 5000 రూపాయలు హాస్టల్ ఫీజు చెల్లిస్తానని హామీ ఇచ్చారు.





విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం
27.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## అర్హులకి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**ఆరు గ్యారంటీలను అమలు చేయాలి**

**సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ**

**మహబూబాబాద్, విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలముందు రాష్ట్ర ప్రజలకి అనేక హామీలను ఇవ్వడం జరిగింది. ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం అరు గ్యారంటీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ పట్టణంలో గల బట్టుఅంజన్న నగర్ లో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర ప్రజలకి అనేక వాగ్దానాలు ఇచ్చింది. ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు కావొస్తుంది కానీ ఇంతవరకు ప్రజలకిచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయక పోగా అనేక కుంటి సాకులు చెప్పుతూ హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తు న్న వారిపై అక్రమ కేసులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె మదార్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు,పార్టీ కేసముద్రం సబ్ డివిజన్ కార్యదర్శి కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి, పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు జిన్నా కవిత, ఐఎఫ్టియు జిల్లా నాయకులు సట్ల యాకయ్య, పి వై ఎల్ నాయకులు దారావత్ సుమన్, గుగులోత్ గణేష్, ఏఐటిఎంఎస్ జిల్లా నాయకులు బానోత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు మంచి మార్గంలో నడవాలి

**హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్**

**ఎల్బీనగర్, విశాలభారతి:**
కుంట్లూరు ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోనత చదువుతున్న విద్యార్థులకు సామ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో , పెన్నులు,పెన్సిల్ రబ్బర్ లు ముఖ్యఅతిథిగా హయత్నగర్ సీఐ నాగరాజు గౌడ్ విచ్చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హయత్నగర్ సీఐ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ..విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చెయ్యాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు గురువులు చెప్పిన మాటలు వింటూ సన్మార్గంలో నడుచుకుంటూ ఉన్నత సాయికి ఎదగాలని కోరారు. ఇప్పుడున్న సమాజంలో టీవీలకు వివిధ ఇతర మాధ్యమాలకు దూరంగా ఉంటూ మంచి మార్గంలో విద్యార్థులు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ శర్మ, అడ్వకేట్, పూర్వ విద్యార్థి చుంచు బాల్ రెడ్డి, బంగారు శశి కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## పర్యావరణ పరిరక్షణకు నిరంతరం కృషి

**కస్తూరి ఫౌండేషన్ సభ్యుడు పగిళ్ల భిక్షం**

**గట్టుప్పల, విశాలభారతి:**
పర్యావరణ పరిరక్షణకు నిరంతరం కస్తూరి ఫౌండేషన్ కృషి చేస్తుందని. అందులో భాగంగానే ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలని కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు సైతం ఏర్పాటు నిర్వహిస్తున్నామని కస్తూరి ఫౌండేషన్ సభ్యుడు పగిళ్ల బిక్షం అన్నారు మంగళవారం కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ సార్ గారు పంపించిన మట్టి గణపతుల విగ్రహాలను గట్టుప్పల మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థులకు ఆర్ఎస్ఎస్ చండూరు ఇంచార్జ్ అజయ్ తో కలిసి విగ్రహాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా బిక్షం మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుతూ. సాంప్రదాయపద్ధంగా గణపతి పండుగను జరుపుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతినే పూజించాలని అన్నారు . కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ చరణ్ చేపట్టే ప్రతి సేవా కార్యక్రమం సమాజం మార్పు కోసమేనని అన్నారు. ఈ కార్యక్రమంలోగంజి రాములు గాజుల అనిల్ కొంగరి నరహరి గంజి శంకర్ చెరుపెల్లి శ్యామ్ కొంగర పాండు జెల్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## గణపతి ఆకారంలో విద్యార్థులు



**ఆర్మూర్, విశాలభారతి:**
నందిపేట్ మండలంలోని ఉజ్వల హైస్కూల్ అవరణలో మంగళవారం విద్యార్థులు మట్టి గణపతి ప్రతిమలను తయారు చేశారు. వినాయక చవితి పండగను పురస్కరించుకొని వినాయకుని మట్టి విగ్రహాలు తయారుచేసి మండల కేంద్రంలోని దుకాణాలకు పంపిణీ చేయనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ గోజూరి అరుణ్ కుమార్ తెలిపారు. ప్రతి సంవత్సరం మట్టి గణపతి లను తయారు చేయడం జరుగుతుందని అన్నారు, విద్యార్థులను వినాయకుడి ఆకారంలో కూర్చోబెట్టారు. మట్టి గణపతులు పూజించడం వలన పర్యావరణాన్ని కాపాడవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వికాస్ రాజ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆఫీస్ రూమ్ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే



**కాప్రా, విశాలభారతి:**
చర్లపల్లి డివిజన్ పరిధిలోని లోకమాత కాలనీ అసోసియేషన్ ఆఫీస్ రూమ్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా కాలనీ వాసులకు శుభాకాంక్షలు తెలిపారు. తమ కాలనీలో నెలకొన్న సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కాలనీ వాసులు కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా చేస్తా అని హామీ ఇచ్చారు.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు రూ. 18000 వేతనం ప్రకటించాలి



**ఆశాలకు గ్రాడ్యుటీమరియు పెన్షన్ కల్పించాలి**

**ఉప్పల్, విశాలభారతి:**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ. సిఐటియు. మంగళవారం నాడు జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఏ హేమలత అధ్యక్షతన ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి, ఎం.రేవతి కళ్యాణి మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆశా సమస్యలను పరిష్కరించాలన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆశ వర్కర్లతో వెట్టిచాకిరి చేయించుకొని కనీస వేతన జీవోను అమలు చేయనటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశ వర్కర్లు సమ్మె చేస్తుంటే సమ్మెల దగ్గరకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం చేస్తాము ఆశ వర్కర్ల సమస్యలు లేకుండా చేస్తామని వాగ్దానాలు చేసినప్పటికీ అధికారంలో వచ్చినప్పటి నుంచి ఇప్పటిదాకా ఆ యొక్క వాగ్దానాలు ఏమయ్యాయి అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నాయకులకు ప్రశ్నించారు. ఎన్నికల ముందు సమ్మెలో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టో పొందుపరిచిన హామీలను 2024 ఫిబ్రవరి 9న జులై 30 డిసెంబర్ 10న గత ఆరోగ్య శాఖ కమిషనర్ గారు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. గతంలో ఇచ్చిన హామీలను ప్రకారం ఆశలకు ఇన్సూరెన్స్ 50 లక్షలు చెల్లిస్తూ ఉత్తర్వులను వెంటనే జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ శ్రీనివాస్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రాధా కోమలత వాసంతి అనిత సబియా లత పద్మ లలిత కవిత యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్లు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి



**తెలంగాణ ఫోటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్**

**తొర్రూరు, విశాలభారతి:**
ఫోటోగ్రాఫర్లు అందుబాటులోకి వచ్చిన నూతన ఫోటోగ్రఫీ టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని తెలంగాణ ఫోటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్ పిలుపునిచ్చారు. మహబూబాబాద్, తొర్రూర్ డివిజన్ ఫోటో, వీడియో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని నాంచారి మడూరు రెడ్డి గార్డెన్ లో ఫోటోగ్రాఫర్ల వర్క్ షాప్ ఘనంగా నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కు సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ ముఖ్యఅతిథిగా హాజరై వర్క్ షాప్ ను ప్రారంభించారు. తొలుత ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

అనంతరం నూతన ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ పరికరాలు, ఎడిటింగ్ సాఫ్ట్వేర్, లైవ్ స్ట్రీమింగ్ టెక్నాలజీ, డ్రోన్ కెమెరాల వినియోగం, 4కే వీడియో రికార్డింగ్, సినిమాటిక్ ఎఫెక్ట్ లపై వర్క్ షాపులో అవగాహన కల్పించారు. వివిధ పరికరాల టెక్నాలజీ పై నిపుణులు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో రెడ్ ఇన్ ల్యాబ్ దుంపటి తిరుపతి రాము , ఉమ్మడి వరంగల్ జిల్లా కోశాధికారి సత్యనారాయణ కార్యదర్శి కేస సందీప్, కోశాధికారి పడగల రవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఫక్రుద్దీన్, తొర్రూర్ మండల అధ్యక్షులు మెరుగు కర్ణాకర్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్ర చారి, గౌరవ అధ్యక్షులు వెంకన్న, కాసర్ల రవి, సాయికిరణ్ , వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ట్రినిటీ పాఠశాలలో వినాయక సంబరాలు



**చౌటుప్పల్, విశాలభారతి:**
మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ స్కూల్లో ముందస్తుగా వినాయక చవితి సంబరాలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ విద్యార్థులు వినాయకుని ఆకారంలో కూర్చొని వినాయకుని ప్రతిరూపం ప్రదర్శించారు. స్కూల్ విద్యార్థులు మట్టితో తయారు చేసిన వినాయకుని ప్రతిష్టించి పూజలు ఘనంగా చేశారు. డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ విద్యార్థులకు వినాయక పండుగ గురించి వివరించారు వినాయకు ఓని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన విగ్రహాలను వాడొద్దని మట్టితో తయారుచేసిన వినాయకులని ప్రతిష్టించి పూజించాలని అన్నారు. వినాయక పండుగ ప్రకృతితో మమేకమైందని వినాయక పత్రిలో వివిధ రకాలైన మొక్కలను వాడతారని అన్నారు. పర్యావరణ సహితంగా వినాయక పండుగ జరుపుకోవాలని ప్లాస్టిక్ ను నిషేధించి జ్యూట్ బ్యాగులని వాడాలని పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కే వి బి కృష్ణారావు, ఉపాధ్యాయులు, అనూష, చందన, జ్యోతి రత్న, భార్గవి సింధు, శిరీష, అనసూయ, లావణ్య, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.



## వినాయక చవితి శుభాకాంక్షలు

**మునుగోడు, విశాలభారతి:**
వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలకు కల్వకుంట్ల మాజీ సర్పంచ్ పగిళ్ల బిక్షం శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ గణనాథుని ఆశీస్సులు ఉండాలని, క్షేమ, స్థైర్య, ఆయురారోగ్యాలు, సకల సంపదలు సిద్ధించాలని, సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, పేదల సంక్షేమానికి ఎదురవుతున్న విఘ్నాలన్నీ తొలగిపోయి, ప్రజలందరికీ విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆయన అభిలాషించారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.